
# కోటికి విద్యలూ



మల్లాది వెంకటకృష్ణమూర్తి

స్వరాజ్యరావు ఇంటినుంచి కూరల మార్కెట్‌కి రెండు ఫర్లాంగుల దూరం వుంటుంది. అయిదునిముషాల నడక.

సంచి పట్టుకుని చక చకా నడుస్తున్నాడు స్వరాజ్యరావు, చేతిలోని సంచీ వూపుతూ. ఆ రోజు రెండవ శనివారం. శెలవుదినం. కూరలు కొనుక్కురావడానికి వెళ్తున్నాడు మార్కెట్‌కి, శనివారం కూరలు చవకగా దొరుకుతాయని. మర్నాడు ఆదివారం. మార్కెట్‌కి శెలవ. కాబట్టి నిలవ వుండవని కూరలు చవకగా అమ్మేస్తారు.

కూరల మార్కెట్ నాలుగడుగుల దూరంలో వుండవగా ఆగిపోయాడు స్వరాజ్యరావు. చూపులు, మార్కెట్‌కి కొంచెం దూరంలోవున్న జనంమీదకి వెళ్ళాయి. దీర్ఘ చతురస్రంగా నిలబడి వున్నారు మనుషులు, చెట్టు క్రింద. వాళ్ళ మధ్యనుంచి డప్పు చప్పుడు వినిపిస్తోంది. మధ్య మధ్యలో డమరుకు చప్పుడు. ఈలలు.

చూడంగానే గ్రహించగలిగాడు స్వరాజ్యరావు ఎందుకు అలా నిలబడి చూస్తున్నారో!

గారడీ !

వాళ్ళ మధ్య గరడీవాడు. తమాషాలు చేస్తున్నాడు. స్వరాజ్యరావు వుత్సాహంతో పొంగిపోయాడు. చాలా రోజులయింది గరడీ ఆట చూసి.

స్వరాజ్యరావుకు గారడీ ఆటంటే చాలా ఇష్టం. చిన్నప్పటినుంచి ఎన్నో ఆటలు చూసాడు. ఎప్పుడు చూసినా, వాళ్ళుచేసే విచిత్రాలు కొత్తగానే వుంటాయి. వినోదంగా వుంటాయి. విసుగనిపించవు.

ఆ రోజు శెలవుదినమే గాబట్టి, త్వరగా అన్నం తిని ఆఫీసుకి వెళ్ళాలనే తొందర లేదు అప్రయత్నంగా ఆ గుంపు వైపు నడిచాడు, ఆట చూడటానికి.

ప్రేక్షకులలో చాలామంది లోక్లాస్‌కి సంబంధించినవాళ్ళు. వాళ్ళే ఎక్కువగా ఆనందిస్తున్నారు. స్వరాజ్యరావులాంటి చదువు కున్నవాళ్ళు చాలా తక్కువ.

చిన్నప్పుడు స్కూలుకు వెళ్ళేటప్పుడయినా, స్కూలునుంచి తిరిగి వచ్చేటప్పుడయినా గరడీ ఆట పూర్తయ్యేదాకా చూసి కాని మరీ కదిలేవాడు కాదు. అంత సరదా స్వరాజ్యరావుకి.

చిన్నపిల్లలందరూ ముందు చుట్టూ కూర్చుని వున్నారు. పెద్దవాళ్ళు వాళ్ళ వెనకాలనిలబడి చూస్తున్నారు ఆ మనుష్యుల మధ్య గారడీవాడు ఒకవైపు, వాడి సహాయకుడు మరోవైపు నిలబడివున్నారు, అందరూ వినేటట్లుగా, గట్టిగా మాట్లాడుకుంటూ.

స్వరాజ్యరావు గారడీవాడు అమర్చిన సామానువంక చూశాడు. ఆసామాను చూసి గ్రహించగలడు స్వరాజ్యరావు, ఏ ఏ ప్రదర్శనలు ఇస్తాడో.

ఒకమూల మనిషి పుర్రె. దాని నోట్లో అంటించని కొత్త సిగరెట్. ఆ పుర్రెకి నూటిగా వరసగా పేర్చిన రక రకాల ఎముకలు. మధ్యలో నేలలో కొట్టిన మేకుకు కట్టివున్న ముంగీస, ప్రక్కనే రెండు పాములుండే బుట్టలు. ఆ బుట్టల ప్రక్కన ఒక బక్కెట్టు. పాములు ఆడించే నాదస్వరం. మాసిపోయిన గుడ్డతో కట్టిన రెండు మూటలు. నాలుగు కత్తులు.

గారడీ చేసేవాడి వెనకాల కట్టివున్న గుర్రం ఎందుకో అర్థం కాలేదు. స్వరాజ్యరావుకి. ఎప్పుడూ గారడీ ఆటల్లో గుర్రాన్ని చూడలేదు. బహుశ కొత్త ఫీట్ ఏదయినా వుండవచ్చు, తను ఇంతక్రితం చూడనిది, అనుకున్నాడు.

బక్కచిక్కిపోయి వుంది ఆ గుర్రం. బండి లాగే శక్తి కూడా దానికి లేదు అని చూడగానే తెలుస్తోంది, స్పష్టంగా. బాగా ముసలిదిలాగా వుంది. ఆ గుర్రానికి రెండు

ఇప్పుడు మీకై సెన్సు లేకుండ లభిస్తున్నది

రు. 25/-ల నాయినా చెల్లుబడిమీద



మీ జీవితరక్షణకై అసలైన ఎయిర్ రైఫిల్ నిజంగా కాల్చుతుంది. దొంగలు, బందిపోటు దొంగలు, వన్యమృగములు, వీటి ధూళబారినుండి మిమ్ము రక్షిస్తుంది. కుందేళ్ళు, పక్షులనుకాల్చి తాజామాంసము పొందండి. పూర్తి స్టైలుది, బరువైనది, చాలదూరం కాల్చగలది.

FOREIGN AGENCIES (WAPT-25)
P. Box 1456, Delhi-6.



## ఉబ్బసమునకు వనమూలిక

స్వర్గీయ శ్రీ శంభూనాన్, రాజస్థాన్ నందు ప్రఖ్యాత రాజకీయ మరియు సాంఘిక ప్రముఖనాయకుడు. ప్రస్తుతము యీ వన మూలికను వీరి మనుమడైన శ్రీ కేశవ మోహన్‌లాల్ ఉబ్బస వ్యాధి నివారణకొరకై (బీదలకు) పంచిపెట్టుచున్నారు. మొట్ట మొదట యీ వనమూలికను శ్రీ శంభూనాన్ వారికి ఒక సన్యాసిచే యివ్వబడెను. ఆదిమొదలు ఉచితముగా వీరు దీనిని 40 యేండ్లు పంచిపెట్టిరి. వీరి నిస్వార్థ సేవకు మెచ్చి ప్రభుత్వంవారు వీరికి ఉపకారవేతనం ఇచ్చిరి. అటుపైన వీరు ఈ నిస్వార్థ సేవను తన మనుమనికి అందజేసి సన్యాశ్రమము స్వీకరించెను. ఇప్పుడు ఈ మనుమడు ఈ కార్యమును చేయుచున్నారు. వీరు ఈ సందర్భమున యీ ప్రజాసేవకు ధనికులమండి ధన సహాయం కొంత కోరుచున్నారు. ఈ వనమూలికనుమూడుదఫాలుపుచ్చుకొన్నవెంటనే అనేక ఉబ్బస వ్యాధిగ్రస్తులు స్వస్థతచెందిరి. బాధితులు ఈ ఓషధికై ఇంగ్లీషులో వ్రాయండి.

SRI KESHAV MOHAN LAL
P. B No: 11463,
Calcutta—6

ప్రకటన కర్తలు:

బాబా శ్రీ శంభూనాద్ సేవా కేంద్రం, పశ్చిమబెంగాల్ సొసైటీస్ రజిస్ట్రేషన్ 1961 చట్టము ప్రకారము రిజిస్టరైనది.

ఇది ఉబ్బస వ్యాధి బాధితుల కొరకై వ్యాధిగ్రస్తుల చందాలతో నడుపబడు చున్నది. ఇందులో డాక్టర్లు మరియు మెడికల్ ప్రాక్టీషనర్లు కూడా గలరు.


## కోటివిద్యలూ

పైపులా గవ్వలు కట్టివున్నాయి. క్రింద వున్న పచ్చ గడ్డి తింటోంది అది.

ఆట ప్రారంభం అయి చాలాసేపు అయి నట్లుగా వుంది. గారడీవాడి సహాయకుడికీ, గారడీవాడికీ, సంభాషణ నడుస్తోంది

'ఎంత డబ్బు కావాలి నీకు ?' అడుగు తున్నాడు గారడీవాడు.

'అయిదు వందలు.'

'ఇందాక వంద చాలన్నావు. ఇప్పుడు అయిదువందలు అంటున్నావు ?'

'అవును అయిదువందలు కావాలి.'

'దేనికి ?'

'పెళ్లి చేసుకుంటాను.'

'వీడికి పెళ్ళా ?' అన్నాడు గారడీవాడు ప్రేక్షకులవైపు తిరిగి. కుడిచేతిలోవున్న ఎముకతో, తన సహాయకుని అందరికీ చూపిస్తూ.

అందరూ నవ్వారు.

'సరే! అయిదువందల రూపాయలా ? డాలర్లా ?'

అడిగాడు గారడీవాడు.

'రూపాయలు.'

'సరే! అయిదువందల రూపాయల నోట్లు తెప్పిస్తాను. ఇది రెండుచేతులతో పట్టుకుని చేతుల రెండూ గట్టిగామూసుకో.'

చిన్నగవ్వ అందరికీ చూపించి, తన సహాయకుడికి ఇచ్చాడు. సహాయకుడు గవ్వ చేతులో పట్టుకుని, 'అయిదువందల రూపాయలనోటు ఎలా తెప్పిస్తావు ? అసలు వుండదుగా ?' అని అడిగాడు, అను మానంగా.

'మంత్రంతో తెప్పిస్తాను. గట్టిగా పట్టు కున్నావా ? ఇప్పుడు ఈ పుర్రెచుట్టూ నీ రెండు చేతులూ మూడుసార్లు తిప్పు.'

సహాయకుడు అలాగే తిప్పాడు. కుడి వైపు మూడుసార్లు, పుర్రెచుట్టూ, తన చేతులని.

చేతిలోని ఎముక, గారడీవాడు, సహాయ కుడి చేతులవంక చూపిస్తూ ఏదోమంత్రం చదివాడు.

'ఇప్పుడు తెరు. చేతిలో అయిదువందల రూపాయలనోటు వుంటుంది.'

ప్రేక్షకులు అందరూ సహాయకుడి కేసి చూశారు. నెత్తి మీది రంగులేవో వెలిగించిన. చేతులవంక చూశారు, నోటు తయారయిందేమోనని.

'సిమయ్యోయ్! నా చేతులు రావటం లేదు. ఏం చేసావు ?'

సహాయకుడు చేతులు విడదీయడానికి బ్రహ్మ ప్రయత్నం చేస్తున్నాడు. కాని విడిపడటంలేదు అవి.

'ఎందుకురావు వస్తాయి.'

'అరె! అతుక్కుపోయాయి. నువ్వే ఏదో చేసావు విడదియ్యి.'

గారడీవాడి మీదకి వచ్చాడు. విడిపడని చేతులతో, సహాయకుడు.

'నీ చేతులు నువ్వు పట్టుకుని, నన్ను తియ్యమంటావే.'

'నువ్వే ఏదో చేసావు. తియ్యి' అరి చాడు సహాయకుడు.

'నేనేం చేసాను. పిళ్ళంతా చూడటంలా ? కావాలంటే అడుగు వాళ్ళనే.'

ప్రేక్షకులవంక చూపించాడు చేతో, గారడీవాడు.

'నాకు డబ్బువద్దు, పెళ్ళివద్దు. చేతులు విడదియ్యి'

బాగా నటిస్తున్నాడు సహాయకుడు, చేతులు విడదీసుకోవాలని చేసే ప్రయత్నం, కోపం

ప్రేక్షకులు నవ్వుతున్నారు, వాళ్ళ మధ్య వినోదానికి.

'నవ్వకండయ్యా. ఎందుకు నవ్వుతారు. చేతులు విడదీయ్యి రో' అరుస్తున్నాడు సహాయకుడు.

'తిట్టుకో, డోంట్ కేర్. ఇప్పుడు చూడండి. వీడికి పెళ్ళిచేస్తాను.'

గారడీవాడు ఏదో మంత్రం చదివి, ఎముక సహాయకుడి నెత్తిమీద తిప్పాడు.

అందరూ విచిత్రం చూస్తున్నారు.

'మొదలు పెడుతున్నాను పెళ్ళి.'

ఎముకతో నెమ్మదిగా తన నెత్తిమీద కొట్టుకున్నాడు గారడీవాడు.

'కొట్టకుబే' అరిచాడు సహాయకుడు. తన తలమీద మళ్ళీ కొట్టుకున్నాడు గారడీ వాడు నవ్వుతూ. తల విదిలించాడు సహాయ కుడు. కొట్టకుబే. నీకే చెప్తేది. చేతులు కట్టేసి, పెళ్ళి చేస్తావని, కొడ తావా'

ప్రేక్షకుల కందరికీ అర్థమయ్యింది.

గారడీవాడు ఏదోమంత్రం వేసాడని, తన నెత్తిమీద కొట్టుకొంటున్న దెబ్బ, సహాయకుడికి తగులుతోందని.

సహాయకుడు ఆ ప్రేక్షకుడి దగ్గరకి వెళ్ళి మళ్ళీ అతుక్కుపోయిన రెండుచేతులూ దానిచుట్టూ తిప్పాడు మూడుసార్లు. అయినా విడిపడలేదు.

ప్రేక్షకులు ఘొల్లున నవ్వారు.

మళ్ళీ గారడీవాడి దగ్గరకి వెళ్ళాడు కోపంగా, చేతులు విడదీయమంటూ.

కాస్సేపు అందరూ వినోదించిన తర్వాత మళ్ళీ మంత్రంచదివి విడదీసాడు, సహాయకుడి చేతులు, గారడీవాడు.

అయిదువందల రూపాయలనోటు సంగతి అంతా మరిచిపోయారు.

'మీ దగ్గర ఎవరిదగ్గరయినా తినేందుకు ఏమయినా వుందా ? బాగా ఆకలివేస్తోంది నాకు ?.' అని చుట్టూ చూసి, ఎవరి దగ్గరా ఏమీ లేదా? ఏరా? నీదగ్గరేమయినా వుందా ?' అని అడిగాడు సహాయకుడి వంక చూసి.

'ఆ. ఇది తిను.'

ఒక మూలవున్న ఒక కత్తి తీసి అందించాడు, సహాయకుడు కోపంగా.

'సరే! అలాగే తింటాను. ఏదీ, నీ చేతులు రెండూ మళ్ళీ దగ్గరపెట్టు' అన్నాడు చిరునవ్వుతో తడుతూ.

బెదిరిపోయినట్టుగా నటించాడు సహాయకుడు. 'వద్దు. మళ్ళీ చెయ్యొద్దు.'

# కోటివిద్యలూ

అన్నాడు రెండు చేతులూ, రెండు జేబుల్లో దాచుకుని.

స్వరాజ్యరావు నవ్వుకున్నాడు.

'మీరు అంతా చూశారుగా. ఈ కత్తి అసహని ఇచ్చాడు వీడు, తినలేనని అనుకొని. ఈ కత్తి మీ అందరి కళ్ళముందూ మింగుతాను. జాగ్రత్తగా చూడండి. ఒక కత్తి కాదు. రెండు తింటాను.'

ప్రక్కనే వున్న ఇంకో కత్తి అందుకున్నాడు.

స్వరాజ్యరావు కత్తులవంక చూసాడు జాగ్రత్తగా. చాలా పదునుగా వున్నాయి, రేకుల్లా. అడుగుపైనే వుంది పొడుగు.

గారడీవాడు రెండు కత్తుల చివరలూ నోటిలోపెట్టి నెమ్మదిగా లోపలికి పోనించసాగాడు కత్తులని. అందరూ వూపిరి బిగబట్టి చూస్తున్నారు. రెండు కత్తులూ పూర్తిగా లోపలికి వెళ్ళిపోయ్యాయి, పిడిదాకా.

గారడీవాడు చుట్టూ తిరిగి, అందరికీ చూపించాడు. తర్వాత నెమ్మదిగా కత్తులని మళ్ళీ బయటికి తీసాడు, నోట్లోనుంచి.

ఆశ్చర్యంగా చూస్తున్న సహాయకుడికి నోరుతెరచి చూపించాడు ఏమీ కాలేదన్నట్టుగా. స్వరాజ్యరావు చాలారోజుల క్రితం చూసాడు, కత్తులు మింగేవాణ్ణి. మళ్ళీ ఇప్పుడే. చాలా తక్కువమంది చేస్తారు,

అది. సన్నగా రేకుల్లావుండే ఆ కత్తుల్ని గొంతులోకి పోకుండా, నోట్లోనే చుట్టుకునేలా చేస్తారు, అనుకున్నాడు స్వరాజ్యరావు.

గారడీవాడు పొట్ట తడుముకుని 'ఇంకా ఆకలి తీరలేదు. ఇంకేదయినా వుందా తినడానికి?' అని అడిగాడు తన సహాయకుడివంక చూసి. సహాయకుడు కాస్సేపు చుట్టూవున్న సామాను వెతికినట్టుగా నటించి, బుట్టతీసి గారడీవాడికి చూపించి 'ఇది తిను' అన్నాడు.

గారడీవాడు బుట్టలోంచి చిన్న పాముని బయటకి తీసాడు. అందరూ భయంగా చూసారు దానివంక. చేతి చూపుడు వేలు అంత సన్నంగావున్న ఆ పాము అడుగున్నరదాకా వుంది పొడవు.

'ఇది తినమంటె తింటాను.' అని చేతిలోనిపాముని చుట్టూ తిప్పి అందరికీ చూపించాడు.

ఎడంచేత్తో డమరుకం అందుకుని అది గబగబా వాయించి, రెండువేళ్ళూ నోట్లోపెట్టి గట్టిగా ఈలవేశాడు గారడీవాడు. లేచి నిలబడ్డ చిన్నపిల్లలని కూర్చోమని సహాయకుడు అందించిన గిన్నెలోని నీళ్ళెత్తి నోట్లో పోసుకున్నాడు. మింగలేదు ఆ నీళ్ళు. మింగకుండానే ఆ పాముని నోట్లో వేసుకుని, పాముతోపాటు మింగాడు నీళ్ళు.


నోరుతెరచి అందరికీ చూపించాడు. నోట్లోలేవు నీళ్ళుకానీ, పాముకానీ. కడుపులోకి వెళ్ళిపొయ్యాయి. గారడీవాడి సహాయకుడు ఆశ్చర్యం నటిస్తూ చూడసాగాడు.

మళ్ళీ బయటకి తెప్పించాడు గారడీవాడు పాముని, నోట్లోంచి. ఈసారి రెండుపాములని ఒకేసారి మింగి మళ్ళీ తెప్పించాడు.

మళ్ళీ రెండు తేళ్ళని తీసాడు, బుట్టలోంచి, పాములని వదిలేసి. అవి మింగి మళ్ళీ తెప్పించాడు నోట్లోంచి బయటకి.

'ఇంకా ఆకలి తీరలేదు. ఇంకేంవుంది?' అడిగాడు గారడీవాడు, సహాయకుడివంక తిరిగి.

'నువ్వు కత్తులు, పాములూ మింగినా బతికే వున్నాడు. ఇంకా ఆకలిట. బాసుగారిడి అన్నలాగా వున్నాడు' అన్నాడు సహాయకుడు ప్రేక్షకులవంక చూస్తూ.



అందరూ నవ్వారు.

'ఆకలి వేస్తోంది. నిన్నే తినేస్తాను'

సహాయకుడు వెనక్కి పరిగెత్తాడు.

'నన్ను తినొద్దు, వద్దు.' అన్నాడు కంగారు నటిస్తూ.

'మరయితే ఏం తినను?

సహాయకుడు కాస్సేపు సామాను వెతికి చిన్న నిమ్మకాయ బయటికి తీశాడు.

'ఇది తిను'

రెండువేళ్ళ కత్తెరలాగా పుపయోగించి, ఆ నిమ్మకాయని కత్తిరించాడు గారడీవాడు, మధ్యకి.

'ఇది చాలదు' అన్నాడు, అవి నేలకేసి కొట్టి.

'అయితే ఆ గుర్రాన్ని తిను.'

ప్రక్కనే ఓ మూలగా పచ్చిగడ్డి మేస్తున్న గుర్రాన్ని చూపించాడు సహాయకుడు.

'గుర్రం తినటానికికాదు. ఎక్కి పరిగెత్తడానికి.'

'అయితే ఎక్కి పరిగెత్తు. నేలమీద కాదు ఆకాశంలో. నీ మంత్ర మేమిటో బయట పడుతుంది.'

'నిజం ఆకాశంలోకి ఎగరమంటావా?' అడిగాడు గారడీవాడు సహాయకుడిని;

'నువ్వొక్కడివేకాదు. ఆ గుర్రంతో పాటు ఎగురు.'

'ఎగురగలను ఎగరనా ?'

అడిగాడు గారడీవాడు ప్రేక్షకుల నుద్దేశించి.

'ఎగురు.' అరిచారు ముందు కూర్చున్న పిల్లలు వుత్సాహంగా వాళ్ల అరుపులలో స్వరాజ్యరావు అరుపుకూడా కలసిపోయింది.

'సరే. మీరందరూ అడుగుతున్నారు కాబట్టి, నేను, ఈ గుర్రంమీద ఎక్కి ఆకాశంలో ఎగురుతాను. ఇలా గుర్రంమీద ఎగరగల మంత్రం మా గురువుగారి దగ్గర నేర్చుకున్నాను. ఆయన ఎవరని మీ రెవరయినా అడగవచ్చు. రెండు సంవత్సరాల దాకా హిమాలయ పర్వతాలలో తపస్సు చేస్తూండేవారు. ఇప్పుడు విదేశాలలో వున్నారు. చాలా గొప్పవారు ఆయన. మీరు పేపర్లలో చదివేవుంటారు ఆయనగురించి. సినిమాలలో చూసేవుంటారు. ఆయన ఫోటో నాదగ్గరవుంది, చూపించనా ?'

అడిగాడు అందరివంకా చూస్తూ.

'చూపించు' అన్నారు ముందర కూర్చున్న పిల్లలు.

'చూపిస్తాను. అందరికీ చూపిస్తాను. ప్రతీఒక్కరూ, ఆయన ఫోటోకి దణ్ణం పెట్టాలి, మీదగ్గరకు ఫోటో వచ్చినప్పుడు. లేకపోతే మీకందరికీ కీడు జరుగుతుంది.'

మూటలోంచి ఒకఫోటోతీసి పట్టుకుని, ప్రేక్షకులకి ఫోటో చూపిస్తూ చుట్టూ తిరిగాడు. స్వరాజ్యరావు తనదగ్గరకి రాగానే,

# పార్కిన్‌సోనిజం

## —పి. రమేష్‌నారాయణ

పార్కిన్‌సోనిజం అన్నది వ్యక్తుల్లో కేంద్ర నాడీమండలానికి సంబంధించిన వ్యాధి. ఈ రోగుల్లో కండర చలనాలు నాడీ మండలం అధీనం తప్పుతాయి. ఇలాంటి వారు సాధారణంగా స్థిరత్వము, ఆటొనామస్ చర్యలు లోపించటం వల్ల తూగుతూ నడవటము, కాళ్ళు చేతులు వణకుట, వేళ్ళు ఎపుడు కదిలి స్తూండటము లాంటి లక్షణాలను వ్యక్త పరుస్తారు. తొలి దశల్లో చాల నింపాదిగ ఈ లక్షణాలు కనబడినా రానురాను ఎక్కువై బలహీనతా, దేహ భాగాలు బిగుసుకు సంభవిస్తాయి. ముఖ్యంగా ముఖం కండరాలు బిగుసు కొని పోవటం వల్ల ముఖకవళికలు మారి ఒక విధంగా తయారవుతుంది. విపరీతపు పరిస్థితులలో ఇది 'ఎన్‌సిఫలైటిస్' కు కూడా దారి తీస్తుంది.

యునైటెడ్ స్టేట్స్‌లో ఈ వ్యాధిని 'షేకింగ్‌పాల్సీ' అంటూ సాధారణంగా వ్యవహరిస్తారు.

తొలిసారిగ 1817 సంవత్సరంలో జేమ్స్ పార్కిన్‌సన్ అన్న ఆంగ్లవైద్యుడు దీని గురించి వైద్య ప్రపంచానికి వెల్లడించాడు. కాని ఈ వ్యాధి నివారణలో సరయిన రసాయనౌషధాల వాడకాన్ని గూర్చిన ప్రముఖ పరిశోధనలు మూడు సంవత్సరాల క్రితం మాత్రమే వెలుగు లోనికి వచ్చాయి. దానికి కారణం మెదడులోని నాడీ కణాల చర్యలకు ఆవశ్యకమయిన 'డోపమైన్' అన్న రసాయనం లోపించటం వల్లే ఈ వ్యాధి వస్తుందని నిశ్చయంగా గుర్తించబడటమే.

ఈ అంశంపై బ్రిటన్ మరియు అమెరికాల్లో జీవరసాయన—వైద్యరంగాల్లో కొనసాగిన పరిశోధనలు 'ఎల్—డోపా' అన్న రసాయనం కొంతవరకు గుణం నివ్వగలదని వెల్లడించాయి. కానీ దీన్ని పుచ్చుకోవటం వల్ల రక్తపీడనం తగ్గటమూ, ఆకలి హరించుట, నాసియాలు రోగుల్లో కలిగాయి. తత్ఫలితంగా న్యూరోమెడికల్ శాస్త్రజ్ఞులు పార్కిన్‌సోనిజం నివారణలోని ఈ రసాయన ప్రభావాన్ని గూర్చి తమ అసంతృప్తిని వెల్లడించారు. ఇలాంటి ఔషధాలు ఒక దజను పైగా ప్రయత్నించబడ్డాయి. న్యూరోసర్జరీ పది శాతం రోగుల్లో మాత్రము సత్ఫలితాల నిస్తుందని తేలింది.

కానీ గత సంవత్సరం ఈ రంగంలో స్విస్ శాస్త్రజ్ఞులు గావించిన పరిశోధనలు ఆసక్తికరమయిన ఫలితాలు నిస్తాయనవచ్చు. స్విట్జర్లాండులోని బెసెల్‌కు చెందిన డాక్టర్‌కురుమ, బార్తలోమి మరియు ప్లెచర్‌లు ఎలుకల మెదడుపై గావించిన ప్రయోగాలు 3—0—మిథైల్ డోపా అన్న క్రొత్త ఔషధాన్ని ఆవిష్కరించాయి. ఈ ముగ్గురు వైద్య శాస్త్రజ్ఞుల పరిశోధనలు హాఫ్‌మన్— లారోషె అండ్ కంపెనీ అన్నసంస్థ తరపున కొనసాగాయి. అంతేగాక, 1971 ఏప్రిల్ నెలలో వీరి పరిశోధనా ఫలితాలు 'నేచర్' అన్న పాశ్చాత్య పత్రికలో బాహాటంగా వెల్లడించబడ్డాయి.

కిరణధార్మిక 3—0—మిథైల్ డోపానుప యోగించి మానవులపైనా, ఇతర క్షీరదాలపైనా వీరు గావించిన ప్రాథమిక ప్రయోగాలు ఎల్‌డోపా లాగ దీన్ని పుచ్చుకోవటం వల్ల నాసియా లాంటి ఇతరులయిన ఇబ్బందులంటూ ఏవీ కలుగలేదని తెలిపాయి.

పార్కిన్‌సోనిజం నివారణలో 'ఫిజికల్ తెరపీ' కూడా చాలా ముఖ్యమైన పాత్రనే వహిస్తుంది. ఈ రోగులు ప్రతిదినము తప్పక చురుకయిన వ్యాయామము గావించటము, కండరాలకు చైతన్యం కల్పించే పనులు చేయటము చాల అవసరం. ఈ రోగుల కదలికలు ఇళ్ళలో అడ్డంకులుండకూడా ఏవీ లేకుండా చూడాలి. తమ వ్యాధిని గూర్చి మానసికంగా బాధపడే అవకాశాలు ఈ రోగుల్లో హెచ్చుగనుండటం వల్ల కుటుంబ సభ్యులు, మిత్రులు వారికెపుడూ ఆనందంగా వుండే వాతావరణము, అవకాశాలు విరివిగ కల్పించాలి.

పెరదుకయినా మంచిదని నమస్కారం పెట్టాడు, తన ఆఫీసర్‌కు ట్రాన్స్‌ఫర్ అయేవిధంగా చూడమని, మనసులో అనుకుని.

సహాయకుడు మధ్య ఒక తెల్లగుడ్డ పరిచాడు. గారడీవాడు ఆ గుడ్డమీద పెట్టాడు ఫోటోని.

'నేను యాచించటానికి రాలేదు. అయినా అడుగుతున్నాను. మీకు తోచిన ధర్మం మీరు చెయ్యండి. ఇంతవరకూ ఎన్నో వింతలు చూపించాను మీకు. ఇప్పుడు ఇంకా అద్భుతమయిన వింతను చూపించబోతున్నాను. ఎవరికి తోచిన డబ్బు వాళ్ళు ఆ గుడ్డమీద వదేయండి, మనసులో మా గురువుగారికి నమస్కరించి


వాయుదూత ట్రాన్సిస్టర్

MINNY MASTER

నిప్పన్ మోడల్ 3 బాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ (గ్యారంటీ సహా) నెలకు రు. 5 వాయిదా. ధర రు 165
పత్రికగా మానికి, పట్నానికి పంపబడగలదు.
TAJ AGENCY
(81) P. B. 2618, N Delhi-5.



చర్మ వ్యాధులకు
డాక్టర్లచే సిఫారసు చేయబడినది

మెడిమిక్స్
ఔషధ సబ్బు
మంగలిగజ్జి, చాకలిగజ్జి (తొడలయందు దురద), తామర, తీట, చెమటకాయలు, మొటిమలు, తెల్ల పొడ, నల్లపొడ మొదలగువాటికి అమోఘమైనది.
అన్ని మందుల షాపులలో దొరకును.
Cholayil Pharmaceuticals,
14, A.P. Road, MADRAS-7.


# కోటివిద్యలూ

మీరు ఏ కోరిక కోరుకుని డబ్బు వేస్తే ఆ కోరిక నెరవేరుతుంది. మీరు విసరిన నాణెం ఫోటోకి తగిలితే మీ కోరిక ఫలిస్తుంది. లేకపోతే లేదు. ఇది గురువుగారి ఆజ్ఞ.'

గారడీవాడు ఇవే మాటలు చెప్పాడు నాలుగయిదుసార్లు, డమరుకు వాయిస్తూ, చుట్టూ తిరుగుతూ

చాలామంది డబ్బు విసరుతున్నారు ఫోటోవైపు. అయిదు పైసలనుంచి, మడత పెట్టిన రూపాయినోట్లదాకా వచ్చి పడుతున్నాయి పరచివున్న తెల్లగుడ్డమీద.

స్వరాజ్యరావు కూడా, తన ఆఫీసర్‌కు ట్రాన్స్‌ఫర్ అవాలి అని మనసులో అనుకుని, అర్ధరూపాయిబిళ్ళ విసిరాడు గురి చూసి, వెళ్ళి ఫోటోకి తగిలింది అది సరిగ్గా.

కాస్సేపటికి డబ్బు పడటం ఆగిపోయింది. అంతా, గారడీవాడువంక చూస్తున్నారు. ఎప్పుడు గుర్రంమీద ఎగురుతాడా అని.

ప్రేక్షకులలో ఒకమూల మాత్రం ఇద్దరు వాదులాడుకోవటం అందరికీ వినిపిస్తోంది, ఏదో ఆస్తి విషయంలో.

గారడీవాడి సహాయకుడు జాగ్రత్తగా డబ్బు ఆ గుడ్డలోనే మూటకట్టాడు, నాలుగు చివరలూ కలిపి. సామానంతా సర్దసాగాడు, చకచకా.

గారడీవాడు గుర్రం దగ్గరకి వెళ్ళి ఆగ అన్నాడు.

'ఇప్పటిదాకా మీరు ఎన్నో గారడీలు చూసి వుంటారు కాని ఇలాంటి తమాషా ఎక్కడా చూసి వుండరు ఈ గుర్రం మీద ఎక్కి, పైకి ఎగురుతాను, మీ అందరి కళ్ళముందూ. పైన మూడుసార్లు చుట్టూ తిరిగి, మీరు చూస్తూండగానే, మళ్ళీ సరిగ్గా ఇక్కడే దిగుతాను. ఇది కనికట్టు విద్య కాదు. నిజంగా ఎగురుతాను.'

చేతిలోని డమరుకు వాయించి, గట్టిగా ఈలవేసి, ఎముకతో గుర్రానికి కట్టివున్న గవ్వలని ముట్టుకుని కళ్ళు మూసుకుని ఏదో మంత్రం చదవసాగాడు.

వాదులాడుకుంటున్న ఇద్దరి గొంతులూ గట్టిగా వినపడుతున్నాయి.

గారడీవాడు కళ్ళు తెరచి వాళ వైపు చూసి 'నిశ్శబ్దంగా వుండండి' అన్నాడు. గుర్రంచుట్టూ మూడుసార్లు ప్రదక్షిణం చేసి, గుర్రం ఎక్కి కూర్చున్నాడు.

అంతా వూపిరి బిగబట్టి చూస్తున్నారు, ఎలా గుర్రంతో పాటు ఆ గారడీవాడు ఎగురుతాడా అని.

'చప్పట్లు కొట్టండి'

గారడీవాడు చెప్పగానే, ముందు కూర్చున్న పిల్లలేకాదు. పెద్దవాళ్ళు కూడా చప్పట్లు కొట్టారు, స్వరాజ్యరావుతో సహా.

'ఇంక పైకి ఎ..'

'క్యా బే. నా యోలా, నీ అంతు తేలుస్తాను.'

ఇందాకటనుంచి వాదులాడుకుంటున్న వాళ్ళలో ఒకడు, మధ్యకదూకి, ఇందాకా గారడీవాడు వుపయోగించిన కత్తులలో ఒకదాన్ని అందుకుని, రెండవాడి వైపు వురికాడు పొడవడానికి.

గబుక్కున గుర్రంమీద నుంచి క్రిందికి దూకి, పొడవబోతున్న వాణ్ణి ఒడిసి పట్టుకున్నాడు గారడీవాడు. ప్రేక్షకులలో ఇద్దరు సహాయం చేయగా, వాడిచేతిలోంచి కత్తి బలవంతంగా లాక్కున్నాడు గారడీవాడు.

గింజుకుంటూ అరుస్తున్నాడు వాడు. పోలీసులకి అప్పగించండి అన్నారు కొందరు.

'నందిగామలో ఒకరోజు ఇలాగే ప్రదర్శనం ఇస్తూంటే, నా కత్తితో ఒకడు ఇంకొకడిని పొడిచేసాడు. తర్వాత కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చింది నేను, పోలీసులు వద్దు. వదిలేయండి.'

ఇంగారగా సామాను సర్ది, ఇద్దరూ గుర్రంమీదకి ఎక్కించారు తమ సరంజామా అంతా, నిమిషాలలో.

గారడీవాడు వెళ్ళిపోగానే క్రమంగా అంతా ఎవరి దారిన వాళ్ళు వెళ్ళిపోయారు, ఆట మధ్యలో చెడగొట్టిన వాడిని తిట్టుకుంటూ.

స్వరాజ్యరావుకి కుతూహలంమీదకి లాగటం లేదు ఇప్పుడు ... గారడీవాడు ఉఖరచేసి చూపిస్తున్న ...మీదకి లాగుతోంది. ఇంతవరకు అది తను ఎక్కడా చూడలేదు.

నెమ్మదిగా, ఖాళీ సంచితో, దూరంగా పోతున్న గారడీవాడి వైపు నడవసాగాడు స్వరాజ్యరావు. గుర్రంతో ఎలా ఎగరగలడు గాలిలోకి? గ్రావిటీ థియరీ ప్రకారం అది అసంభవం. గారడీవాడు అసాధ్యుడిలాగా వున్నాడు. చేసినా చేయగలడు మంత్రాలతో. నిజంగా మంత్రాలు వచ్చేమో వాడికి.

వాడిని కొద్ది దూరంలో అనుసరించ

గారడీ వాళ్ళని చూస్తూ విస్తుపోయాడు. జరిగిన సంఘటన గుర్తుకు వచ్చింది స్వరాజ్యరావుకి.

ఒకసారి, ఆదివారం, మంగలిషాపుకి వెళ్ళి క్షవరం చేయించుకు రమ్మని పావలా ఇచ్చి పంపాడు నాన్న. మంగలిషాపుకి వెళ్ళేదారిలో గారడీ జరుగుతూంటే, ఆగిపోయాడు చూస్తూ.

'మీదగ్గరవున్న డబ్బు నాకు ఇవ్వకపోతే, మీరు ఇంటికివెళ్ళేలోపల చచ్చిపోతారు. ఇదిగో, ఇవ్వాళ రాత్రి, సరిగ్గా పన్నెండు గంటలకి ఈ పామువచ్చి మిమ్మల్ని కాటేస్తుంది?'

ఒక ఒళ్ళు జలదరించే పాముని చూపించాడు. తను భయపడి, పావలాకాసు వాడిముందు విసిరేసి, ఇంటికి పరిగెత్తుకెళ్ళాడు. జరిగింది విని కోపంవచ్చింది నాన్నకి. ఆ నెలంతా తను క్షవరం చేయించుకోలేదు. తర్వాత నెలలో గుండుచేయించాడు నాన్న, పావలా పోగొట్టానన్న కోపంతో.

స్వరాజ్యరావు అనుకున్నట్టుగానే, ఒక సినిమా థియేటర్ దగ్గర ఆగాడు గారడీవాడు. ఒకచోట గుర్రంమీద సామాను దింపి, మళ్ళీ ఆట మొదలుపెట్టడానికి సిద్ధం అయాడు.

స్వరాజ్యరావుకూడా చుట్టూ చేరినవాళ్ళలో కలిసిపోయి చూడసాగాడు ఆట.

చాలాభాగం ఆట ఇందాక జరిగినట్టుగానే జరిగింది, కొద్దిపాటి తేడాతో. తన ఆఫీసర్‌కి వెంటనే ట్రాన్స్‌ఫర్ కావాలని మళ్ళీ అర్ధరూపాయకాసు విసిరాడు. సరిగ్గా ఫొటోకి తగిలింది, అర్ధరూపాయ బిళ్ళ.

గుర్రంమీద ఎక్కాడు గారడీవాడు, గుర్రంచుట్టూ మూడుసార్లు ప్రదక్షిణం చేసి చిన్న పిల్లలని చప్పట్లు కొట్టమన్నాడు.

అందరితోపాటు మళ్ళీ చప్పట్లుకొట్టాడు స్వరాజ్యరావు గట్టిగా.

అప్పటిదాకా నెమ్మదిగా కీచులాడుకుంటున్న ఇద్దరిలో ఒకడు అందరి మధ్యకు దూకి 'ర్యాబే. నాయాలా. నీ అంతు తేలుస్తాను' అన్నాడు, గారడీవాడు కత్తి అందుకుని.

గారడీవాడు గుర్రంమీదనుంచి దూకి, వాడిచేతులో కత్తి లాక్కోవటం, ఇదివరకు నందిగామాలో ఇలాగే ఒకసంఘటన జరగడం, తను కోర్టుచుట్టూ తిరగిన సంఘటన చెప్పటం జరిగిపోయింది.

ఆశ్చర్యంగా చూస్తున్నాడు స్వరాజ్యరావు, కత్తి పట్టుకున్నవాడిని.

ఇందాకటి వాడేవాడు. ఇందాక మార్కెట్ దగ్గర జరిగిన ఆటలో కూడా, అందరి మధ్యకిదూకి, కత్తి అందుకుని, పొడవడానికి సిద్ధమయింది వాడే.

సామానుసర్దుకుని వెళ్ళిపోతున్నగారడీ వాడిని చూసినవ్వుకున్నాడు స్వరాజ్యరావు.

గారడీవాడు చాలా తెలివయిన వాడు. నిజానికి ఆ గుర్రంమీద కూర్చుని ఎగరలేడు. అంతశక్తిలేదు. కాని అలా ఎగరగలనని చెప్పి, అందరిదగ్గరా డబ్బు వసూలు చేసి, చివరికి గుర్రంమీద ఎగరలేకపోతే తంతారు; డబ్బు లాక్కుంటారు.

అలా జరగకుండా వుండడానికి ఈ ఏర్పాటు చేసుకున్నాడు పైకి ఎగురుతాడని భావించే సమయానికి, తన మనుషులలో ఒకడయినవాడు గొడవచేస్తాడు - కత్తి అందుకుని. దాంతోవాండి బెదిరి వెళ్ళిపోతారు.

గారడీవాడు చల్లగా జారుకోవచ్చు.

ఆ గలాభాకూడా ఆటలోని భాగమేనని స్వరాజ్యరావు తేలికగా గ్రహించగలిగాడు. గారడీవెంట కొంత దూరంలో నడుస్తున్న వాడిని చూస్తూ.

# ధీగుణములు



— బులుసు వేంకటరమణయ్య. ధర్మపథం

'అతడు చాలా బుద్ధిమంతుడు' అని అంటే వినయ విధేయతలు కలవాడనీ, నీతిమంతుడనీ జనులు అనుకోవడం పరిపాటి అయిపోయింది. 'గొప్ప తెలివి తేటలు కలవాడు' అని అనుకోవడం అరుదు. ధీమంతుడని అంటేనే ఆ అర్థం వెంటనే స్ఫురిస్తుంది.

ధీమంతుడికి కొన్ని మంచి గుణాలున్నాయి. అవి ఆతనిలోని విశిష్టత్వాన్ని తెలుపగలవు. అవి ఏవనగా—

"గ్రహణం ధారణం చైవ
స్మరణం ప్రతిపాదనమ్,
ఊహోఽపోహోఽర్థ విజ్ఞానం
తత్త్వజ్ఞానం చ ధీగుణాః."

గ్రహించడం, గ్రహించినదాన్ని మరిచిపోకుండా ఉండడం, అవసరమైనప్పుడు గ్రహించినదాన్ని స్ఫురణకు తెచ్చుకోవడం, స్ఫురణకు తెచ్చుకున్నదాన్ని సమయానుకూలంగా కార్యసిద్ధికి ఉపయోగించుకోవడం, కానరానిదాన్ని తెలుసుకోవడం, లేనిదాన్ని ఊహించుకోవడం, ఆయా విషయాల స్వరూపాదులను తెలుసుకోవడం — ముఖ్యంగా తత్త్వజ్ఞానం సంపాదించడం ధీమంతుని లక్షణాలు. ఇవి విద్యాభ్యాసం, అనుభవం మొదలైనవాటి మూలంగా లభించేవి.

ఏదైనా విషయాన్ని విద్యాదికృషివల్ల తెలుసుకోవచ్చు. కాని, ఆ తెలిసినదాన్ని జ్ఞప్తిలో ఉంచుకోకపోతే, దానివల్ల ఏమీ ప్రయోజనం ఉండదు.

కొందరికి ఆ విషయం బాగా జ్ఞాపకం ఉంటే ఉండవచ్చు. కాని, కావలసినప్పుడు స్మరణకు రాకపోవచ్చు. అలా స్ఫురణకు రాని విషయం బుద్ధిలో ఉన్నా నిరుపయోగమే అవుతుంది. ఆ విధంగా తలపునకు వచ్చిన దాన్ని ఉపయోగించుకోవడమూ ఒక విశేషమే! ఉపయోగం లేనిది తలపునకు వచ్చినంతమాత్రం ప్రయోజనం ఏమిటి ఉంటుంది?

ఇట్టి గుణాలు కలవారి బుద్ధి పాదరసం వలె ప్రవహించి, అనేక విషయాలన్నీ— గోచరాలు కాని వానిని ఊహింపజేస్తుంది. లేనివాటినికూడా ఉన్నట్టు చూపిస్తుంది.

అట్టి నిశితమయిన ప్రజ్ఞవలన పదార్థాల తత్త్వం సులభంగా అవగాహన మవుతుంది. గూఢమై, సులభగ్రాహ్యం కాని తత్త్వజ్ఞానాన్ని కలిగిస్తుంది.

సమగ్రమైన మనీష కలవారియందు ఈ ఉత్తమ లక్షణాలన్నీ కానవస్తాయి.